దేవుడు క్షమించలేనంత పాపము చేసియున్నావు అని నీవు తలంచవలసిన అవసరములేదు. నీవు పశ్చాత్తాపపడి, నీ పాపమును ఒప్పుకొనినప్పుడు దేవుడు దానిని క్షమించును. దేవుడు ఇచ్చు పాపక్షమాపణను, నూతన హృదయమును మనము అంగీకరించవలెను.

నలిగిన హృదయమును దేవుడు బాగుచేయుటకు, నీ పాపములను ఒప్పుకొని, వాటిని విడిచిపెట్టుము. దేవుడు, ప్రతి చెడు వ్యసనములనుండి నిన్ను విడిపించి నిన్ను రక్షించును.

నలిగిన హృదయము గలవారిని బాగుచేయుటకు దేవుడు ఇష్టపడుచున్నాడు. దేవుని ప్రేమ మరియు సమాధానముతో నిండిన క్రొత్త హృదయమును నీవు కలిగియుండుటకు దేవుడు, యేసు క్రీస్తును ఈ లోకములోనికి పంపెను. యేసు క్రీస్తు నీ పాపములకొరకు చనిపోయి మూడవ దినమున తిరిగి లేచెను.

**దేవుడే నీ అబ్బా తండ్రి:**

ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము – అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము. (రోమా 8:15)

ఆశ్చర్యకరమైన విషయమేమనగా ప్రపంచాన్ని సృష్టించినటువంటి సృష్టికర్త నీకు అబ్బా తండ్రిగా ఉండాలని ఇష్టపడుచున్నాడు. నాన్న అను పదమును హెబ్రీ భాషలో అబ్బా అని అందురు. దేవుడు నీ పాపములను క్షమించి నలిగిన నీ హృదయమును బాగుచేసి నీకు అబ్బా తండ్రిగా ఉండి నిన్ను తన వాక్యప్రకారము నడిపించి కాపాడుటకు ఇష్టపడుచున్నాడు. ఇప్పుడు నీవు అబ్బా తండ్రియందు భద్రపరచబడియున్నావు. నీవు ప్రతిరోజు ఉదయమున దేవుని వాక్యమైన పరిశుద్ధగ్రంథమును చదివి వాక్యానుసారముగా ప్రార్థించుము. ఈ అలవాటు నీవు దేవున్ని అబ్బా తండ్రిగా అర్థము చేసికొనుటకు సహాయపడును.

జాన్ పి. మెక్ టర్నాన్

## నలిగిన హృదయము గలవారు చేయవలసిన ప్రార్థన

“దేవా, నా పాపములను ఒప్పుకొని, పశ్చాత్తాపపడుతున్నాను. నా పాపములకొరకు యేసుక్రీస్తు సిలువపై తన రక్తమును కార్చి మరణించి తిరిగి లేచెనని విశ్వసించుచున్నాను. యేసుక్రీస్తును నా ప్రభువుగా మరియు నా రక్షకునిగా అంగీకరించుచున్నాను. ఇప్పుడు మీరు నా పరలోకపు తండ్రి అని, నాకు నిత్యజీవము కలిగెనని నమ్ముచున్నాను.

పరలోకమందున్న తండ్రీ, నా నలిగిన హృదయమును బాగుచేయండి. నా హృదయమును గాయపరచిన వారినందరిని క్షమించుచున్నాను. భయము, చింత, బాధ, ద్వేషము, నిరుత్సాహము మరియు చెడునడతనుండి బాగుచేయండి. మత్తు మందులనుండి నన్ను విడిపించండి. నా పాపమునుండి విడిపించుటకు మరియు విరిగిన హృదయమును బాగుచేయుటకు యేసుక్రీస్తును పంపినందుకు వందనములు.”

ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు. (లూకా 4:18)

ఉచిత బైబిల్ సాహిత్యము కొరకు సంప్రదించండి
JESUS MEDIA NETWORK, P.O Box 13, Tirupati 517507, AP, INDIA



# నలిగిన హృదయము గలవారిని బాగుచేయుటకు యేసు క్రీస్తు వచ్చెను

*. . . నలిగినవారిని విడిపించుటకు ఆయనను పంపియున్నాడు. (లూకా 4:18)*

*. . . నలిగిన హృదయము గలవారిని దృఢపరచుటకు ఆయన నన్ను పంపియున్నాడు. (యెషయా 61:1)*



ఈ దినములలో మత్తుమందులు వాడుట, నిరుత్సాహము మరియు ఆత్మహత్యల సందిగ్ధస్థితి వున్నది. మనిషి ఎదుర్కొంటున్న మానసిక సమస్యలను భరించలేక కొకైన్, క్రాక్, హెరాయిన్ లేక సిగరెట్ అను మత్తుమందులను ఉపయోగిస్తున్నాడు. ఇవి మాత్రమే కాకుండా ఔషధ నిర్ణయమేరకు ఉపయోగించు ప్రొజాక్, వాలియమ్ మనిషి మానసికమైన చింత, నిరుత్సాహమునుండి బయటపడుటకు ఉపయోగించుచున్నాడు.

నిరుత్సాహముతో, చింతతో మరియు అధిక ఒత్తిడితో బాధపడుతున్న వారి సంఖ్య దినదినమునకు అధికమౌతున్నది. ఆత్మహత్యల సంఖ్యకూడా అధికమౌతున్నది. ఈ సమస్యల తీవ్రత మనిషి ఆరోగ్య పతనమునకు మరియు మరణమునకు దారి తీయును. నలిగిన హృదయపు గాయములను బాగుచేసికొనుటకు మనిషి ఇటువంటి మత్తుమందులను ఉపయోగిస్తున్నాడు. అయితే ఇవి బాధ మరియు నొప్పిని అణచివేయుటకు మనిషి చేయుచున్న ప్రయత్నము మాత్రమే. అంతరంగములోని నొప్పికి స్వస్థత

మరియు మనస్సుకు శాంతి అవసరమైయున్నది. ఇందుకే దేవుడు యేసు క్రీస్తును పంపించెను. నలిగిన హృదయమును స్వస్థపరచుటకును మరియు మనిషికి శాంతిని ఇచ్చుటకును యేసు క్రీస్తు వచ్చెను.

**నలిగిన హృదయము యెక్క లక్షణములు : భయము, నిరాశ, నిస్సహాయత, ఒంటరితనము మరియు బాధాకరమైన సంఘటనలు.**

నలిగిన హృదయము విరిగిన ముక్కలవలె ఉండును. తీవ్రముగా విరిగిన ఎముకలను మీరు ఎప్పుడైనా చూచివుంటే ఆ విధముగానే నలిగిన హృదయముకూడా ఉండును. నలిగిన హృదయమును గూర్చి బైబిల్ చాలా స్పష్టముగా తెలియజేయుచున్నది.

నలిగిన హృదయమునందు అబద్దములు, కోపము, భయము, చింత, బాధ, ద్వేషము మరియు కఠినత్వము వుండును. ఉద్వేగములు మరియు నిరుత్సాహము మత్తుమందులకు దారి తీయుచున్నవి. ఈ ఉద్వేగములను విరిగిన హృదయము ఉత్పత్తి చేయుచున్నది. నిజమైన సమస్య ఏదనగా విరిగిన హృదయము.

### హృదయము విరుచునది ఏది?




విడాకులు (ఇది ఎక్కువగా పిల్లలను పాడుచేయును), మనస్సునకు మరియు శరీరమునకు తగులు గాయములు, విసర్జింపబడుట, తృణీకరింపబడుట, ద్వేషము, జగడము, గర్భనిచ్ఛిత్తి, విషాధము మరియు మరణము.

ఈ లోకములో జరుగుచున్న అనేక విషయములు హృదయమును నలిపివేయును. ఈ భూమిమీద ఏదీకూడా దానిని బాగుచేయలేదు. మానసిక రోగ నివారణ మందులు ఎంతమాత్రము బాగుచేయలేవు. నలిగిన హృదయముయొక్క ఫలితములను అనుభవించుట తప్ప ఈ లోకము మరేమియు చేయలేదు. అయితే యేసుక్రీస్తు మాత్రమే నలిగిన హృదయమును బాగుచేయగలడు. మంచి వైద్యుడు అన్నది ఆయనకున్న అనేక బిరుదులలో ఒకటి. ఈయన విరిగిన హృదయమును బాగుచేయుటకు దేవునిచే పంపబడినవాడు.

కాలు విరిగినప్పుడు, వైద్యుడు ఎముకలను తిరిగి వాటి స్థానములో పెట్టి కట్టుకట్టును. ఈ పనిచేయుటకు మరమేకులు వేసి దానిచుట్టూ మూసపోసి కట్టుకట్టును. ఈ విధముగానే మంచి వైద్యుడైన యేసు క్రీస్తు నలిగిన హృదయమును బాగుచేయును. విరిగి, నలిగిన ముక్కలన్నిటిని తిరిగి వాటి స్థానములో పెట్టి, హృదయమును కట్టును. ఆ విధముగా బాగుచేసి ఎప్పటికీ బాగా ఉండునట్లు చేయును.

నలిగిన హృదయమును రాతి హృదయము అని, యేసుక్రీస్తు బాగుచేసిన హృదయమును మెత్తని హృదయము అని బైబిల్ చెబుతున్నది. దీనిని గుండె మార్పిడిగా చూడవచ్చును.

నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. **(యెహెజ్కేలు 36:26)**

బాగు చేయబడిన క్రొత్త హృదయము ఇప్పుడు దేవునితో శృతి కూర్చబడినది. ఇది దేవుని ప్రేమను మరియు సమాధానమును కలిగియుండుటకు శక్తివంతమైనది. మనిషిని బాధపెట్టు ఆ ఉద్వేగములు ఇప్పుడు పూర్తిగా ఆగిపోవును. మరియు దేవుని సమాధానము వారిలో నివసించునట్లు మనిషికి విడుదల అనుగ్రహింపబడెను. మనిషిని బాధపెట్టు భయమునుండి, చింతనుండి మరియు నిరుత్సాహమునుండి దేవుడు తన పరిశుద్ధాత్మ ద్వారా విడుదల అనుగ్రహించుచున్నాడు.

దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెనుగాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు. **(2 తిమోతి 1:7)**

బాగుపడిన ఈ హృదయమునందు దేవుని ప్రేమ మరియు సమాధానము ఉండునట్లు దేవుడు చేసియున్నాడు. మనము దేవునిలో ఎదుగుతున్న కొలదిగా ఆయన ప్రేమ మరియు సమాధానము మనలో ఎదుగును. మన సమాధానమును ఏదియు తీసివేయలేనంతగా మరియు ఆయన ప్రేమనుండి మనలను ఏదియు వేరుచేయలేనంతగా ఎదుగుదుము. మనము దేవునితో తన సంపూర్ణ ప్రేమ మరియు సమాధానముతో నివసించునట్లు, మన నలిగిన హృదయమును బాగుచేయుటకు దేవుడు యేసుక్రీస్తును పంపియున్నాడు.

మొదటగా నలిగిన హృదయము బాగవుటకు యేసు క్రీస్తు సువార్తను విశ్వసించవలెను. నలిగిన హృదయమును దేవుడు బాగుచేయుటకు ముందు, మన జీవితములో సమస్యగావున్న పాపమును మనము ఒప్పుకొనవలెను. పాపము మనిషిని దేవునినుండి వేరుచేసినది. ఇప్పుడు మనము పాపమును విడిచిపెట్టి తనతో సమాధానపరచబడుటకు దేవుడు యేసు ప్రభువును పంపెను.

పాపమువలన వచ్చు జీతము మరణము. అయితే యేసుక్రీస్తు సిలువపై తన రక్తమును చిందించి మరణించుట వలన నీ పాప జీతమును ఆయన చెల్లించెను. కాబట్టి ఇప్పుడు నీవు నీ పాపములనుబట్టి పశ్చాత్తాపపడుటద్వారా పాప క్షమాపణ పొందుకొని దేవునితో సమాధానపడవచ్చును. ఇది నీకు దేవునితో నిత్యజీవమును అనుగ్రహించును. దేవుడు నీ పాప సమస్యనుండి విడిపించియున్నాడు గనుక నీ హృదయమునుకూడా బాగుచేయును.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. **(యోహాను 3:16)**

రెండవదిగా నీవు ఇతరులను క్షమించవలెను. దేవుడు యేసు క్రీస్తుద్వారా మన పాపములను క్షమించెను. ఆ ప్రకారముగా మనము కూడా మనకు విరోధముగా తప్పు చేసినవారిని, బాధపెట్టినవారిని క్షమించవలెనని దేవుడు కోరుచున్నాడు.

మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. **(మత్తయి 6:14)**

ఒకవేళ క్షమించలేనంత విధముగా ఎవరైనా నీ హృదయమును గాయపరచివుంటే నీవు వారిని క్షమించునట్లు దేవుని కృప మరియు ప్రేమ కొరకు దేవుని అడుగవలెను. నీవు క్షమించుటకు అవసరమైన శక్తిని, మనస్సును దేవుడు నీకిచ్చును.